# అమీర్ ఆఫ్ ఖతార్‌ని కలుసుకున్న ప్రధానమంత్రి

ఫిబ్రవరి 15, 2024

దోహాలోని అమిరి ప్యాలెస్ వేదికగా, ఖతార్ అమీర్ గౌరవనీయ షేక్ తమీమ్ బిన్ హమద్ అల్ థానీతో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ ఈ రోజు సమావేశమయ్యారు.

2. ఈ సందర్భంగా, అమిరి ప్యాలెస్‌కి చేరుకున్న ప్రధానమంత్రికి సంప్రదాయక పద్ధతిలో స్వాగతమందించారు. అనంతరం, ఇరు దేశాల తరఫున ప్రతినిధి స్థాయి మరియు పరిమిత-స్థాయి చర్చలు జరిగాయి. ఆర్థిక సహకారం, పెట్టుబడులు, ఇంధన భాగస్వామ్యం, అంతరిక్ష సహకారం, పట్టణ మౌలిక సదుపాయాలు, సాంస్కృతిక అనుబంధాలు మరియు ప్రజల మధ్య అనుబంధాలతో సహా, అనేక అంశాల మీద చర్చలు నిర్వహించారు. ప్రాంతీయ మరియు ప్రపంచ సమస్యల మీద కూడా ఇరు దేశాల నాయకులు అభిప్రాయాలు పంచుకున్నారు.

3. ఖతార్‌లో నివసిస్తున్న 8 లక్షలకు పైగా భారతీయ సమాజం బాగోగులు చూస్తున్నందుకు అమీర్‌కి ప్రధానమంత్రి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే, ఖతార్‌తో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత విస్తృతమైన మరియు పటిష్టమైన స్థాయికి తీసుకెళ్లే విషయంలో భారతదేశం నిబద్ధతతో ఉన్నట్లు ప్రధానమంత్రి తెలియజేశారు. త్వరలోనే భారత సందర్శనకు రావాల్సిందిగా అమీర్‌ను ప్రధానమంత్రి ఆహ్వానించారు.

4. ప్రధానమంత్రి ప్రకటన అనంతరం అమీర్ ప్రతిస్పందించారు. గల్ఫ్ ప్రాంతంలో తమ విలువైన భాగస్వామిగా ఉన్నందుకు ఆయన భారతదేశాన్ని ప్రశంసించారు. ఖతార్ అభివృద్ధిలో భారతీయ సమాజపు శక్తివంతమైన సహకారాన్నీ, ఖతార్‌లో జరిగిన వివిధ అంతర్జాతీయ కార్యక్రమాల్లో భారత సమాజం ఉత్సాహంగా పాల్గొనడం పట్ల కూడా అమీర్ ప్రశంసలు కురిపించారు.

5. ఈ సమావేశం తర్వాత, ప్రధానమంత్రి గౌరవార్థం అమిరి ప్యాలెస్‌లో విందు కార్యక్రమం నిర్వహించారు.

**దోహా**
**ఫిబ్రవరి 15, 2024**